రామ్‌మనోహర్ లోహియాకు ఘన నివాళి


లోహియా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ. సింహాద్రి

లాలాపేట: సామాజిక పరివర్తన ఉద్యమాన్ని హైదరాబాద్ కేంద్రంగా జాతీయ స్థాయిలో నడిపిన డాక్టర్ రామ్‌మనోహర్ లోహియాను నేటి తరంగా స్ఫూర్తిగా తీసుకోవాలని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. ఆదివారం తార్నాకలోని పార్టీ కార్యాలయంలో రామ్‌మనోర్ లోహియా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజం స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను, సామాజిక పరివర్తన విలువలను మర్చిపోతున్నారని అన్నారు. వ్యాపార విలువలు కేంద్రంగా పౌర సంబంధాలు మారడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. రాజకీయాల్లో సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సోదరభావం, ఐక్యతా విలువలను పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్రాజయ్య, ములాయం సింగ్ యాదవ్ బ్రిగేడ్ అధ్యక్షుడు బాలు యాదవ్ తదితరులున్నారు.

వైభవంగా అమ్మవారి ఊరేగింపు


నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు

బౌద్ధనగర్: దేవి నవరాత్రి ఉత్సవాలు దసరా పండుగతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారి ఊరేగింపులు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. బౌద్ధనగర్‌లోని నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో కిలోల్లో.. టమాటా రూ.51, నల్లవంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండకాయ 40, పచ్చిమిర్చి 23, బజ్జీమిర్చి 55, క్యాప్సికమ్ 60, పచ్చకాకర 38, పందిరి బీర 45, క్యాబేజీ 23, క్యారెట్ 35, దొండ 28, గుండుబీన్స్ 95, గింజ చిక్కుడు 55, గోకరకాయ 28, కీర 18, దోసకాయ 40, బీట్‌రూట్ 38, ఉల్లిగడ్డ 45, ఆలుగడ్డ 36, చామగడ్డ 35, మొరంగడ్డ 23, కందగడ్డ 50, సొరకాయ 15, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 4-5, ముల్లంగి 5-6. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో రావణ దహనం


సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో రావణ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అంబరాన్నంటిన దసరా సంబరాలు

సనత్‌నగర్: దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. వాడవాడలా విజయదశమి సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. జమ్మిచెట్టుకు శమీపూజ నిర్వహించారు. నవరాత్రుల పాటు రోజుకొక అలంకారంలో విశేజ పూజలందుకున్న దుర్గామాతను మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గంగమ్మ ఒడికి చేర్చారు. ప్రతియేటా దసరా రోజున సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించే రావణదహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు అశేష భక్తజనం తరలివచ్చారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమలు హాజరై జమ్మిచెట్టుకు శమీపూజ జరిపారు. అనంతరం స్థానిక రాంలీలా మైదానంలో రావణుడి ప్రతిమను దహనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆలయ ఈవో సత్యనారాయణనాయుడు నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్‌తో పాటు అర్చకులు రవీంద్రాచార్యులు, సుదర్శనాచార్యులు, రిపుంజయశర్మ, సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- బేగంపేట్ కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవ ముగింపు కార్యక్రమంలో భక్తులు పోటెత్తారు. ఆలయ ట్రస్టీ ఫౌండర్ చెక్కల సుభాష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.
- బేగంపేట్ ప్రకాష్‌నగర్ భూలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త విశాల్‌సుదం ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ఆవరణలో జరిగిన రావణ దహనం కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు.

అడ్డగుట్ట: తుకారాంగేట్ పహాడీ హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆలయ అభివృద్ధి, పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నక్క మధు నేతృత్వంలో నిర్వహించిన రావణ దహణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు తరలివచ్చారు. స్థానిక కార్పొరేటర్ లింగానిప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ దంపతులు, ఆదం విజయ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, శ్రీరాములు, కృష్ణ, శివకుమార్, విజయ్‌కుమార్, రమేష్ బాబు, నర్సింగ్‌లు కార్యక్రమంలో పాల్గొని రావణ దహనం చేశారు.


దుర్గాదేవి పూజలో కోట నీలిమ...


బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ


కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్...


హనుమాన్ ఆలయ వద్ద రావణ దహన కార్యక్రమానికి హాజరైన ప్రజలు


తుకారాంగేట్‌లో రావణ దహనాన్ని చూసేందుకు భారీ ఎత్తున వచ్చిన ప్రజలు


తుకారాంగేట్ పహాడీ హనుమాన్ దేవాలయం ఆవరణలో రావణ దహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రావణ దహనం.. చెడుపై మంచి సాధించిన విజయం

రసూల్‌పురా: కంటోన్మెంట్ నియోజకవర్గంలో దసరా పర్వదినం సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్, బొల్లారం, అయ్యప్ప కాంపౌండ్, డౌటన్‌బజార్ ప్రాంతాల్లో ఆదివారం రావణ దహణం కార్యక్రమం నిర్వహించారు. న్యూబోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ లో బోయిన్‌పల్లి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ దహనం కార్యక్రమంలో శ్రీగణేష్ పాల్గొని రావణుని విగ్రహానికి నిప్పు అంటించారు. ఈ సందర్భంగా రావణసురుడిపై శ్రీరాముడు, మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం సాధించడంతో ఈ దసరా పర్వదినం జరుపుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే సీహెచ్. మల్లారెడ్డి, ఎంఎల్‌ఆర్‌ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, వ్యాపారవేత్త సామల రాఘవరెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, వివిధకాలనీల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అదేవిధంగా బొల్లారంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యంలో జరిగిన రావణ దహనం కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు అర్వింద్. జీవి. బాల్‌రాజ్. రషీద్, నవీన్, రాజు, గాంధీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నరసింహన్ కన్నన్ తదితరులు


బోయిన్‌పల్లిలో రావణ దహనం జరుగుతున్న దృశ్యం

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు నెల్లి సత్య ప్రభుత్వాన్ని కోరారు. రీయింబర్స్ నిధులు విడుదల చేయకపోవడంతో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రవేటు కాలేజీల యజమానులు సర్టీఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓయూ కాలేజీల్లో నిధుల కొరత

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లోని 10 కాలేజీలతో పాటు అనుబంధ నిజాం, సికింద్రాబాద్, సైఫాబాద్ పీజీ కాలేజీలు, జిల్లా పీజీ సెంటర్లలో తీవ్రమైన నిధుల కొరత ఏర్పడింది. గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీ యింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో కాలేజీలు జీరో బడ్జెట్‌తో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఓయూలో వివిధ కోర్సులు చదివే విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ అయినందున ఫీజులు ఎవరూ చెల్లించడం లేదు. విద్యార్థులు ఫీజులు చెల్లించక, ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయక ఓయూ కాలేజీలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి.

అతిథి అధ్యాపకుల వేతనాలు చెల్లించండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా 135 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న అతిథి అధ్యాపకుల వేతనాలు చెల్లించాలని తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డా. చింతల కిశోర్‌కుమార్ కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంత వరకు వేతనాలు చెల్లించక పోవడంతో అధ్యాపకుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ముఖ్యమైన పండుగ దసరాను అరకొరగా చేసుకున్నారని కనీసం దీపావళి వరకైనా వేతనాలు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

లాలాపేట: ఉన్నత విద్యాభ్యాసంతో ప్రపంచస్థాయి మేధావిగా గుర్తింపు పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తార్నాక చింతల్ బస్తీ నాయకులు తుంగ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం చింతల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని నిత్యం మన జీవితాల్లో అనుసరించేలా దళిత బహుజనులందరిని జాగృతం చేసేలా గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రతి ఆదివారం ఈ జ్ఞానమాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, చింతల్ నాయకులు పాల్గొన్నారు.


చింతల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాలను సమర్పిస్తున్న దృశ్యం

AUCTION NOTICE

It is hereby notified that the under mentioned land/ property will be sold by publication for arrears of revenue under the provisions of Section-36 of Telangana Revenue Recovery Act II of 1864 unless the defaulter or other person acting on his behalf, or claiming an interest in the land/ property tenders the full amount of the arrears of revenue, with interest and other charges, before sunset on the day 22.10.2024 to that appointed for the sale i.e., 23.10.2024

Taluk	Secunderabad
Village	Bholakpur
Survey Number	Part of T.S.No.48, 'L' Block, '102' Ward
Sub-Division	
Description of the land/ Property (whether Nanja, Punja or garden) and of any building on it belonging to the defaulter	(Revised estimate) 2,119.98 Sft & 550.02 Sft put together 2,670 Sft plinth area along with 61.65 Sq.yards and 15.95 sq.yards together 77.60 Sq.yards of undivided share of land in Unit No.3, First floor, building known as 'Dr.Pandit Rao Patnekar's Mythri Arcade' with the following schedule: **North:** 40' wide road, **South:** 18' width passage, **East:** Common staircaseUnit No.1&2, **West:** Unit No.4
Estimated extent	2,670 Sft
Amount of arrears due (upset price)	Rs.2,24,46,319/- (Two Crores Twenty four lakhs forty six thousand three hundred nineteen rupees only)
(Upset price)	Rs.1,54,86,000/- (One Crore Fifty four lakhs Eighty six thousands rupees only)
Name of the defaulter	Vasavi Co-op Urban Bank Ltd, M.G. Road Branch
Date of Sale	23-10-2024 at 11.00 AM
Place of sale	Unit No.3, 'Dr.Pandit Rao Patnekar Mythri Arcade', M.G. Road, Secunderabad
Terms of Sale	1. A demand draft from any Nationalized bank for an amount of Rs. 2,00,000/- to be drawn in the name of Tahsildar, Secunderabad and shall be presented before the undersigned authority as a condition to participate in the public auction. The Demand drafts of Rs. 2 Lakhs will be returned to unseccessful bidders. 2. The successful bidder shall also deposit 15% of the sale amount on the date of sale and the remaining within 30 days from the date of sale failing which the 15% of sale amount shall be forfeited. 3. The defaulter is entitled to deposit the arrears of revenue namely Rs.2,24,46,319/- before the date of auction namely 22.10.2024 (before the expiry of working hours). 4. The defaulter can deposit the arrears amount one day before the date of auction till end of the working day.

Station : Secunderabad
Dated : 30.09.2024

Sd/- Tahsildar
Secunderabad Mandal, Hyderabad District

ఘనంగా అలయ్..బలయ్


కార్యక్రమంలో పాల్గొన్న కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ బోయిగూడ ముదిరాజ్ సంఘంలో ఆదివారం ముదిరాజ్‌లు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ జిల్లాలలో పాటు నగర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్ కులస్తులు హాజరైనారు. ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు విద్యా, ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఎన్నో సంవత్సరాల నుంచి ముదిరాజ్ కులస్తులను డీ నుంచి ఏ గ్రూప్‌లోకి మార్చాలనే డిమాండ్ ఆచరణకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులస్తులు తమ హక్కుల కోసం ఐక్యం ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో గొడుగు ఆంజనేయులు, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, నవాడ రాంమూర్తి, ముదిరాజ్ మహాసభ నాయకుల సదానంద్, ప్రకాశ్, చెన్నయ్య, సురేందర్, శ్రీకాంత్, శారద, చంద్రమౌళి, దివాకర్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు


లాలాపేటలో దసరా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్

లాలాపేట: విజయదశమీ దసరా మహోత్సవాలను తార్నాక డివిజన్ పరిధిలో ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు. లాలాపేటలో బోడ్రాయి సమీపంలో స్థానిక ప్రజలంతా చేరి జమ్మిచెట్టుకు పూజలు చేశారు. అనంతరం అందరూ అలయ్ బలయ్, జమ్మి ఆకుతో దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ హైదరాబాద్ జిల్లా కోఆర్డీనేటర్ శ్రీరామ్ శివకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయదశమీ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాలాపేట నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


ఉత్సవాల్లో అలయ్ బలయ్ చెప్పుకుంటున్న యువకులు

కులగణన జీఓపై హర్షం

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో కుల గణన కోసం ప్రభుత్వం జీవో నంబర్ 18 జారీ చేయడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం పేర్కొన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి కులగణను శ్రీకారం చుట్టడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల పోరాటం వలనే ప్రభుత్వం కులగణను జీవో జారీ చేసిందన్నారు.


మాజీ మంత్రి హరీష్‌రావుకు దసరా శుభకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర బెవరేజీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ తదితరులు


సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలసి దసరా శుభకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ఘనంగా ఆచార్య కేసరి హనుమాన్ జయంతి

రాంగోపాల్‌పేట్: ఆచార్య కేసరి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆదివారం ప్యారడైజ్ ప్రాంతంలోని హర్యానా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. చిన్మయ స్పిరిచ్యువల్ అకాడమి, గాంధియన్ స్కూల్ పికెట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేసరి హనుమాన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించి ప్రదర్శించిన బుర్రకథను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో చిన్మయ స్పిరిచ్యువల్ సైన్స్ అకాడమి ప్రతినిధి బీపీ సింఘాలక్ష, డైరెక్టర్ ఆచార్య సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆనంద ప్రభు, కుమారి ఇందిరారాణి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.


కేసరి హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

సనత్‌నగర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట నీలిమ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ ఆమెకు సూచించారు.



ఎటుచూసినా పండగ సందడే

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్‌లో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా జీరాలోని చారిత్రాత్మకమైన నవగ్రహ హనుమాన్ దేవాలయం కిక్కిరిసిపోయింది. జమ్మి ఆకుతో ప్రతి ఒక్కరినీ కలుసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేయడం కనిపించింది.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు

దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పలు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా అనంతరం సోమవారం అమ్మవారి విగ్రహాలను ఉరేగించి ప్రత్యేక పూజలు చేశారు. బన్సీలాల్‌పేట్ గొల్లకొమురయ్య కాలనీలో గోపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం అత్యంత వైభవంగా ఉరేగింపు నిర్వహించారు.


గొల్లకొమురయ్య కాలనీలో అమ్మవారి ఊరేగింపు